5న కరీంనగర్ కు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్

- గాంధీబొమ్మ నుంచి కమాన్ వరకు మహా పాదయాత్ర
- 50 వేల మందితో భారీ ర్యాలీ
- కరీంనగర్ నేతలతో సన్నాహక సమావేశం..
- జన సమీకరణ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ దిశానిర్దేశం



5 లో...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

సోమవారం | 2 | నవంబర్ | 2026 ◆ పేజీలు : 8



ఎల్ నినో ప్రభావంతో వాతావరణ మార్పులు.. తగ్గిన దిగుబడులు.. పెరిగిన నిత్యావసర ఖర్చులు

కూరగాయల ధరల మంట..

2 లో..

సామాన్యుడి జేబుకు చిల్లు!

కూరగాయల ధరలు రోజురోజుకూ అమాంతంగా పెరుగుతుండటంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోంది. నిత్యం వంటింట్లో ఉపయోగించే టమాటా, పచ్చిమిర్చి, ఉల్లిగడ్డలు, బెండకాయ, వంకాయ, దొండకాయ, బీరకాయ, క్యారెట్, బీన్స్ తదితర కూరగాయల ధరలు పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో తక్కువ ధరలకే లభించిన కూరగాయలు ప్రస్తుతం అధిక ధరలకు విక్రయిస్తుండటంతో కుటుంబ బడ్జెట్ తారుమారవుతోంది. రోజువారీ కూలీ పనులు చేసుకునే కార్మికులు, చిరుద్యోగులు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి ప్రజలు కూరగాయలు కొనుగోలు చేయాలంటేనే ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది.

● కొనరావుపేట, ప్రజాజ్యోతి

ప్రమాదాలకు కేరాఫ్‌గా 563వ జాతీయ రహదారి!


- పూడూరు శివారులో కంటైనర్ ఢీకొని మరొక వ్యక్తి మృతి
- ఇదే రహదారిపై గతంలోనూ పలువురి దుర్మరణం



కొడిమ్యాల, నవంబరు 1 (ప్రజాజ్యోతి): 563వ జాతీయ రహదారిపై ప్రమాదాల పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే ఈ రహదారిపై జరిగిన పలు ప్రమాదాల్లో ఎంతోమంది ప్రాణాలు కోల్పోగా.. తాజాగా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామ శివారులో జరిగిన మరో ఘోర ప్రమాదం ఒకరి ప్రాణాలను బలిగొంది. కంటైనర్ లారీ కారును బలంగా ఢీకొట్టడంతో కరీంనగర్‌కు చెందిన

మిగతా 2 లో...

- నిత్యం రద్దీ.. తరచూ ప్రమాదాలు.. పట్టించుకోని అధికారులు
- ప్రాణాలు పోయాకే స్పందిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు



ప్రమాదాలకు నిలయంగా కోరుట్ల వెంకటపూర్ ఎక్స్ రోడ్



ఎల్ నినో ప్రభావంతో వాతావరణ మార్పులు.. తగ్గిన దిగుబడులు.. పెరిగిన నిత్యావసర ఖర్చులు



కూరగాయల ధరల మంట..

సామాన్యుడి జేబుకు చిల్లు!

కూరగాయల ధరలు రోజురోజుకూ అమాంతంగా పెరుగుతుండటంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోంది. నిత్యం వంటింట్లో ఉపయోగించే టమాటా, పచ్చిమిర్చి, ఉల్లిగడ్డలు, బెండకాయ, వంకాయ, దొండకాయ, బీరకాయ, క్యారెట్, బీన్స్ తదితర కూరగాయల ధరలు పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో తక్కువ ధరలకే లభించిన కూరగాయలు ప్రస్తుతం అధిక ధరలకు విక్రయిస్తుండటంతో కుటుంబ బడ్జెట్ తారుమారవుతోంది. రోజువారీ కూలీ పనులు చేసుకునే కార్మికులు, చిరుద్యోగులు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి ప్రజలు కూరగాయలు కొనుగోలు చేయాలంటేనే ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది.

● కొనరావుపేట, ప్రజాజ్యోతి

మరోవైపు వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు, ఎల్ నినో ప్రభావం కారణంగా ఉష్ణోగ్రతలు, వర్షపాతం తీరులో మార్పులు సంభవించే అవకాశాలు ఉండటంతో వ్యవసాయ రంగంపై ప్రభావం పడుతోంది. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం, కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడటం వల్ల కూరగాయల సాగు, దిగుబడులపై ప్రభావం పడుతోంది. పంటలు ఆశించిన స్థాయిలో చేతికి రాకపోవడం, పండించిన పంటలను మార్కెట్లకు తరలించే సమయంలో రవాణా ఇబ్బందులు ఎదురవడం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి.కూరగాయల సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు పెరగడంతో రైతులకు సాగు వ్యయం భారంగా మారుతోంది. అదే సమయంలో మార్కెట్లకు వచ్చే కూరగాయల సరఫరా తగ్గితే ధరలు మరింత పెరుగుతున్నాయి.రైతుల వద్ద తక్కువ ధరలకు కొనుగోలు చేసిన కూరగాయలు వినియోగదారుల వద్దకు చేరేలోపు రవాణా, నిల్వ, ఇతర ఖర్చులు కలిసిపోవడంతో కొనుగోలు ధరలకు, విక్రయ ధరలకు మధ్య వ్యత్యాసం పెరుగుతోంది.

వంటింటి బడ్జెట్ పై ప్రభావం

కూరగాయల ధరలు పెరగడంతో ప్రతి కుటుంబం తమ నెలవారీ ఖర్చులను తిరిగి సర్దుబాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.గతంలో వారానికి సరిపడా కూరగాయలను ఒకేసారి కొనుగోలు చేసే కుటుంబాలు ప్రస్తుతం అవసరమైన మేరకే కొనుగోలు చేస్తున్నారు.కిలోలకొద్దీ కొనుగోలు చేసే వారు అరకిలోతో సరిపెట్టుకుంటుండగా, కొందరు తక్కువ ధరలో లభించే కూరగాయల వైపు మొగ్గు చూపుతున్నారు. ధరలు పెరగడంతో వంటకాల విషయంలోనూ మార్పులు చేసుకోవాల్సి వస్తోందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

కూరగాయల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంబంధిత అధికారులు గుర్తించి మార్కెట్లలో ధరలపై పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటూనే వినియోగదారులకు సరసమైన ధరలకు కూరగాయలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచిస్తున్నారు. రైతుబజార్లు,స్థానిక మార్కెట్లలో కూరగాయల సరఫరాను మెరుగుపరిచి మధ్యవర్తుల ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా సూచనలు, సాంకేతిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఒకవైపు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, మరోవైపు కూరగాయల ధరల పెరుగుదలతో సామాన్య కుటుంబాల ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా మారుతోంది.ధరలు ఎప్పుడు తగ్గుతాయోనని ప్రజలు కూరగాయల ధరలను నియంత్రించి సామాన్యులకు ఉపశమనం కల్పించాలని కోరుతున్నారు.

ప్రమాదాలకు కేరాఫ్‌గా 563వ జాతీయ రహదారి!

(మొదటి పేజీ తరువాయి...)

హరీష్‌మెట్టువాని (52) మృతి చెందగా, ఆయన భార్య రియా గాయపడ్డారు.ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..కరీంనగర్‌కు చెందిన హరీష్ తన భార్యతో కలిసి టాటా నెక్సాన్ కారులో కరీంనగర్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తుండగా ఆదివారం ఉదయం పూడూరు శివారుకు చేరుకోగానే కరీంనగర్ వైపు వస్తున్న కంటైనర్ లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ కారును బలంగా ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హరీష్‌ను కరీంనగర్‌లోని రెనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందగా,ఆయన భార్య రియాకు గాయాలయ్యాయి.ఇదిలా ఉండగా.. ఈ జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటూ అమాయకుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. వరుస ప్రమాదాలతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. రహదారిపై ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది. మృతుడి సోదరుడు హరీష్ తేజో వాన్ ఫిర్యాదు మేరకు కంటైనర్ లారీ డ్రైవర్ ఉత్రేశ్వర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రమాదాలకు నిలయంగా కోరుట్ల వెంకటపూర్ ఎక్స్ రోడ్

కోరుట్ల, నవంబర్ 1 ప్రజాజ్యోతి కోరుట్ల పట్టణంలోని వెంకటపూర్ ఎక్స్ రోడ్ ప్రమాదాలకు అడ్డాగా మారుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ ప్రధాన కూడలి వద్ద ప్రమాదాల ముప్పు పొంచి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాహనదారులు, పాదచారులు ఈ మార్గంలో ప్రయాణించాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు.వెంకటాపూర్ ఎక్స్ రోడ్ మీదుగా ప్రతిరోజూ ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు, భారీ వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాల రద్దీ మరింత పెరుగుతోంది. ఈ క్రమంలో వాహనదారులు అప్రమత్తంగా లేకపోవడం, ట్రాఫిక్ నియంత్రణ సరిగా లేకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నా చర్యలేవీ?

ఈ కూడలి వద్ద ప్రమాదాల నివారణకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ప్రమాదాలు జరగకుండా ముందుగానే చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.కూడలి వద్ద అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, రాత్రి వేళల్లో స్పష్టంగా కనిపించేలా రేడియం సూచికలు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడం అత్యవసరమని స్థానికులు కోరుతున్నారు.

ప్రాణనష్టం జరిగే వరకు ఎదురుచూస్తారా?

ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన అంశాన్ని అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత హడావుడి చేయడం కంటే ముందుగానే సమస్యను గుర్తించి పరిష్కరించడం అధికారుల బాధ్యత కాదా? అని ప్రశ్నిస్తున్నారు.

ఉన్నతాధికారులు స్పందించాలి

కోరుట్ల వెంకటపూర్ ఎక్స్ రోడ్ వద్ద నెలకొన్న పరిస్థితిపై మున్సిపల్, పోలీస్, ట్రాఫిక్, రహదారుల శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి ప్రమాదాలకు కారణాలను గుర్తించి తగిన రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా ఇప్పటికైనా అధికారులు మేల్కొని వెంకటపూర్ ఎక్స్ రోడ్ వద్ద ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలని కోరుట్ల పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే పరిస్థితి కాకుండా, ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

సీఈసీజ్ఞానేశ్,కుమార్ ,తక్షణమే రాజీనామా చేయాలి

- వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- తెలంగాణ భవన్ నుంచి రామ్‌లీలా మైదానం వరకు మార్చ్: ఓటర్ల తొలగింపు అక్రమాలపై వేముల వాడ నేతలు
- విప్ ఆది శ్రీనివాస్, నేతృత్వంలో ఢిల్లీలో భారీ ప్రదర్శన
- ప్రజాస్వామ్య పరిరక్షణకు వేములవాడ ప్రజా ప్రతినిధుల మద్దతు



వేములవాడ,నవంబర్,1 ప్రజాజ్యోతి: వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆధ్వర్యంలో ఢిల్లీలో దేశంలో ప్రజాస్వామ్య పరి రక్షణే ధ్యేయంగా, అక్రమాల ని రోధమే లక్ష్యంగా ఢిల్లీలోని చారి త్రాత్మక రామ్‌లీలా మైదాన్‌లో ఇండియాకూటమిఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 'ఓట్ బచావో, దేశ్ బచావో' భారీ ర్యా లీకివేములవాడనియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు బ్ర హ్మరథం పట్టారు. వేములవాడ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో వేములవాడ కాం గ్రెస్ బృందం ఈ నిర సన కార్యక్రమంలోఅత్యంతఉత్సా హంగా పాలుపంచుకున్నారు.వేముల వాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు , స్థానిక మున్సిప ల్ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్యు నాయకులతో కలిసిఢిల్లీలోనితె లంగాణ భవన్ నుంచి రామ్‌లీ లా మైదానం వరకు భారీ ప్రదర్శనగా బయలుదేరారు.జాతీయ స్థాయిలో చేపట్టిన ఈ పోరాటంలో వేములవాడ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్‌శ్రేణులు చురుగ్గా పాల్గొని తమ నిరసన గళాన్ని వినిపించారు.ఈ సందర్భంగా వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు గారు మాట్లాడుతూ.. దేశంలో ఓట్ల చోరీ యథేచ్ఛగా జరుగుతోందని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికే ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఈ ర్యాలీని నిర్వహిస్తున్నామని అన్నారు. రాజ్యాంగ బద్ధంగా నడవాల్సిన వ్యవస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ క్రమంలోనే కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు. అంతేకాకుండా, సీఈసీ నియామకం, రక్షణకు సంబంధించి 2023లో తీసుకొచ్చిన వివాదాస్పద చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని పుల్కం రాజు కోరారు. ఓటరు జాబితాల సవరణ ప్ర క్రియ(సర్)పేరుతో అనేక చోట్ల అక్రమాలు జరుగుతున్నాయని విమర్శించారు. అందుకే ఈ సర్ ప్రక్రియను త క్షణమే నిలిపివేసి,నిబంధనలకు విరుద్ధంగా తొలగించిన అర్హులై న ఓటర్ల పేర్లను తిరిగి జాబితా లో చేర్చాలని స్పష్టం చే శారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో పూ ర్తి విశ్వసనీయత కలగాలంటే రాబోయే రోజుల్లో దేశంలో జరి గే అన్ని రకాల ఎన్నికలను ఈ వీఎంలకు బదులుగా బ్యాలట్ పేపర్లతోనే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రాంగణం నుంచి ప్రారంభమై రామ్‌లీలా మైదానం వరకు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో సాగిన ఈ నిరసన ర్యాలీలో వేములవాడమున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల ప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు.

సమీకృత మార్కెట్ ను ప్రారంభించాలి



చొప్పదండి, నవంబర్ 1 (ప్రజాజ్యోతి): చొప్పదండి వ్యవసాయ మార్కెట్లో నిర్మాణం పూర్తయిన సమీకృత మార్కెట్ ను వెంటనే ప్రారంభించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. మార్కెట్ అందుబాటులోకి రాకపోవడంతో ప్రధాన రహదారిపైనే కూరగాయలు, చికెన్, మటన్ తదితర విక్రయాలు జరుగుతున్నాయి. సమీకృత మార్కెట్ భవనాలు నిరుపయోగంగా ఉండడంతో మందు బాబులు తమకు అడ్డాగా మార్చుకున్నారు. దీనికి తోడు సంఘ వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నాయని సమీప ప్రాంత వాసులు వాపోతున్నారు. దాదాపు రు. 2 కోట్లతో నిర్మించిన సమీకృత మార్కెట్ ను రాజకీయ వివక్షత చూపకుండా వెంటనే ప్రారంభించాలని కోరుతున్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఆవునూరి రమేష్

- ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక..
- నియామకానికి కృషి చేసిన సర్పంచ్ ఓగుల పూజ రాజేందర్ కు కృతజ్ఞతలు





సుల్తానాబాద్, నవంబరు 1: (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ శ్రీ వినాయక భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం సంఘ భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సభ్యులందరి ఆమోదంతో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన ఆవునూరి రమేష్, గౌరవ అధ్యక్షుడిగా బొల్లి నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆరెపల్లి రత్నం ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా న్యాతరి దేవేందర్ కుమార్, క్యాదాసి రమేష్, ఓగుల అంజయ్య, జాయింట్ కార్యదర్శిగా కస్తూరి రాజు, ప్రచార కార్యదర్శులుగా కల్వల మహేష్, న్యాతరి రాజేందర్, కోశాధికారిగా కొడిపాక సతీష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎండీ అజ్జు, ఆరెపల్లి అమర్, కుడుదుల రమేష్, క్యాదాసి లచ్చయ్య, గున్నాల శ్రీనివాస్, ఇరుగురాల మల్లేష్, న్యాతరి మహేందర్, కల్వల రంగయ్య, ముక్క బాబురావు, ప్రతాప్, శ్రీనివాస్, క్యాదాసి శంకరయ్య, కుడుదుల సాయిరాంలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఆవునూరి రమేష్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు,సంఘం బలోపేతానికి కార్యవర్గసభ్యుల సహకారంతో పనిచేస్తానని పేర్కొన్నారు.తన నియామకానికి కృషిచేసిన కాట్నపల్లి గ్రామ సర్పంచ్ ఓగుల పూజ రాజేందర్ తో పాటు సహకరించిన పలువురు నాయకులు,సంఘం సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నూతన అధ్యక్షుడితో పాటు కార్యవర్గ సభ్యులను పలువురు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓగుల రాజేందర్, ఎదుల్ల శంకరయ్య, ఆరెపల్లి రాయమల్లు, తిప్పారపు దివాకర్, నరసయ్య, ప్రతాప్, రాజు, ఆసంపల్లి శంకరయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల కిటకిట

► స్వయంగా ఏర్పాట్లను పరిశీలించిన ఈవో





వేములవాడ,నవంబర్,1:ప్రజాజ్యోతి. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయం ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి దర్శనార్థం వివిధ ప్రాంతాలనుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.ఈసందర్భంగా భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఆలయంలో అభిషేకం, అన్నపూజ, కుంకుమ పూజ, స్వామివారల కల్యాణం, చండీ హోమం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములతో పాటు గండ దీపంలో నూనె పోసి తమ మొక్కుబడులను భక్తిశ్రద్ధలతో చెల్లించుకున్నారు.

సౌకర్యాలను పరిశీలించిన ఈవో... ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఆలయ (ఈ.వో) రమాదేవి స్వయంగా ఆలయ ప్రాంగణంలో పర్యవేక్షించారు. ఉచిత దర్శనం లైన్లు, ప్రదక్షిణ కోడెలు కట్టే ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.దర్శనానికి వచ్చిన వృద్ధులు, చిన్న పిల్లలు సాధారణ భక్తులతో స్వయంగా మాట్లాడి, దర్శనాలు ఏ విధంగా జరుగుతున్నాయో, వసతులు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ భద్రతపై ఎస్పీఎఫ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్ శర్మ, ఆలయ సిబ్బంది, ఎస్పీఎఫ్ పోలీసులు మరియు హోంగార్డులు పాల్గొన్నారు.

సనాతన హిందూ ధర్మ పరిరక్షణ ఆధ్వర్యంలో పండ్ల బండ్ల వితరణ





రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 1(ప్రజాజ్యోతి) నిరుపేద యువతీ యువతులకు నిరుద్యోగులకు వ్యాపారస్తులకు మహిళలకు వృద్ధులకు విద్య వైద్యం మరియు ఆర్థిక సహాయం చేయాలని గొప్ప సంకల్పంతో సనాతన హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఏర్పడింది. దానిలో భాగంగా ఇద్దరు పేదవారికి, బస్సు రాజు మరియు రమణారెడ్డి కి అరటి పండ్ల బండి నడుపుకోవడానికి ఆర్థిక సా యం చేశారు వారికి పండ్లు అమ్ముకోవడానికి పండ్ల బండ్లు సనాతన హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కొనివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైశ్య భవన్ అధ్యక్షుడు కటకం సత్తయ్య గారు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్ , హిందు ఉత్సవసమితి అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ, విశ్వహిందూపరిషత్ పట్టణ కార్యదర్శి గుంటుక పురుషోత్తం, బిజెపి నాయకులు నాగుల శ్రీనివాస్ ,మామిడాల కృష్ణ అధ్యక్షుడు బద్దేపురి దేవేందర్, జనరల్ సెక్రెటరీ శ్రీపతి సత్యనారాయణ ఉపాధ్యక్షుడు సిరిమల్లె శ్రీహరి ఆర్గనైజింగ్ సెక్రటరీ బూర శ్రీనివాస్ మరియు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లకు స్వస్తి పలుకుదాం..

- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి!
- బావుసాయిపేట ఉప సర్పంచ్ నవీన్

కొనరావుపేట,నవంబర్ 01 (ప్రజాజ్యోతి)



ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకూపెరుగుతుండటంతో పర్యావరణానికి తీవ్రముప్పు ఏర్పడుతోందని కొనరావుపేట మండలం బావుసాయిపేట ఉపసర్పంచ్ తిక్కల నవీన్ అన్నారు.ముఖ్యంగా నిత్యజీవితంలో ప్రతి చిన్న అవసరానికీ ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు ప్రజల ఆరోగ్యంపైకూడా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా చిన్నచిన్నమార్పులు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని.ముఖ్యంగా చికెన్ సెంటర్లకు వెళ్లేటప్పుడు ప్లాస్టిక్ కవర్లు అడగకుండా, ఇంటి నుంచే స్టీల్ లేదా ఫుడ్ గ్రేడ్‌తో తయారు చేసిన శుభ్రమైన ఫుడ్ కంటైనర్లు,టిఫిన్ బాక్సులు తీసుకెళ్లి వాటిలోనే చికెన్ తీసుకురావాలని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సూచించారు. ఇలా చేయడం వల్ల ఒకసారి ఉపయోగించి పడేసే ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.ప్లాస్టిక్ కవర్లు వినియోగించిన తర్వాత వాటిని ఎక్కడపడితే అక్కడ పడేయడం వల్ల కాలువలు, రహదారులు, బహిరంగ ప్రదేశాలు కలుషితమవుతున్నాయని ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణంలో సులభంగా కుళ్లిపోకపోవడంతో దీర్ఘకాలం పాటు సమస్యగా మారుతున్నాయని. చెత్త పేరుకుపోవడం, మురుగు కాలువలు పూడుకుపోవడం వంటి సమస్యలకు కూడా ప్లాస్టిక్ వ్యర్థాలు ఒక కారణంగా నిలుస్తున్నాయని అన్నారు. అందువల్ల ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అత్యవసరమని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.పర్యావరణాన్ని కాపాడటం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని గుర్తించాలని. దుకాణదారులు, వ్యాపారులు, వినియోగదారులు అందరూ కలిసికట్టుగా ముందుకు వస్తేనే ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించడం సాధ్యమవుతుందని తెలిపారు.ముఖ్యంగా చికెన్ సెంటర్లు,కిరాణా దుకాణాలు,కూరగాయల మార్కెట్లకు వెళ్లేటప్పుడు పునర్వినియోగానికి అనువైన సంచులు,కంటైనర్లు తీసుకెళ్లే అలవాటును ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని.మార్పు కోసం ఇతరుల వైపు చూడకుండా మన ఇంటి నుంచే మార్పును ప్రారంభించాలని. చిన్న అలవాట్లే పెద్ద మార్పులకు పునాది అవుతాయని. నేటి తరం పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తే భావితరాలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలుగుతామని. ఉన్నారు.ప్లాస్టిక్ కవర్ల వినియోగానికి స్వస్తి పలికి, పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను అలవాటు చేసుకొని మన ఆరోగ్యాన్ని, ప్రకృతిని కాపాడుకుందామని.సూచించారు.

వేములవాడ భీమేశ్వర స్వామిని దర్శించుకొన్న సినీనటి గీతా సింగ్



వేములవాడ,నవంబర్,1ప్రజాజ్యోతి వేములవాడశ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ని ప్రముఖ సినీ నటి 'కితకితలు' గీతా సింగ్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ మండపంలో అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం దేవస్థానం ఈవో శ్రీమతి రమాదేవిని గీతా సింగ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

హరీష్ రావుకు ఘన స్వాగతం

- దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణుల ఆత్మీయ ఆహ్వానం



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 1, ప్రజా జ్యోతి:బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు పెద్దపల్లిలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఆదివారం పెద్దపల్లి బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆయనకు సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా హరీష్ రావుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం హరీష్‌రావు స్థానిక బీఆర్ఎస్ నాయకులను పేరుపేరునా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నాయకులతో ఆప్యాయంగా ముచ్చటించి కొద్దిసేపు సమయం గడిపారు. ఆయన రాకతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొలనూర్ ఎస్సీ కాలనీలో లోవోల్టేజ్ సమస్యకు పరిష్కారం

- నూతన డీటీఆర్ ప్రారంభం



కోనరావుపేట, నవంబర్.01 (ప్రజాజ్యోతి) కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో నెలకొన్న లోవోల్టేజ్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. కాలనీలో విద్యుత్ సరఫరా సరిగా లేక పోవడంతో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన గ్రామ సర్పంచ్ జలగం అరవింద్ రావు ఈ సమస్యను విద్యుత్ శాఖ ఏఈ దివ్య దృష్టికి తీసుకెళ్లారు. కాలనీ ప్రజలకు ఎదురవుతున్న విద్యుత్ సమస్యను వివరించి, శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.సర్పంచ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ఏఈ దివ్యనూతన డీటీఆర్ (డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్) మంజూరుకు చర్యలు తీసుకున్నారు. దీంతో ఎస్సీ కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కారానికి నూతన డీటీఆర్ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఆదివారం రోజున నూతన డీటీఆర్‌ను ప్రారంభించారు.నూతన డీటీఆర్ అందుబాటులోకి రావడంతో కాలనీలో లో వోల్టేజ్ సమస్య తగ్గి విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. తమ సమస్యను విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేసిన సర్పంచ్‌కు, సానుకూలంగా స్పందించి నూతన డీటీఆర్ మంజూరు చేసిన విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జలగం అరవింద్ రావు, ఉపసర్పంచ్ బిట్ల బాబు, పాలకవర్గ సభ్యులు, ఏఈ దివ్య, లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం, లైన్‌మెన్ శ్రీనివాస్, ఎల్పర్ శ్రవణ్‌తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ చోరీపై దేశవ్యాప్త పోరాటం.. ఎన్నికల సంఘం తీరుపై ఆది శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం

- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి
- రాంలీలా మైదానంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన
- వేములవాడ నుంచి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



వేములవాడ,నవంబర్,1:ప్రజాజ్యోతి.దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు సంరక్షణే లక్ష్యంగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.రాష్ట్రప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి చేరుకుని నిరసన కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, ఓటు హక్కును అపహాస్యం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఓట్ల చోరీని చూస్తూ ఊరుకునేది లేదని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే కుట్రలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో ఓటరే అంతిమ నిర్ణయాధికారి అని, అలాంటి ఓటరు హక్కులను కాలరాసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఓటర్ల జాబితాలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఎన్నికల సంఘాన్ని అడ్డం పెట్టుకుని బీజేపీ పెద్దలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఓటర్ల జాబితాలను ప్రభావితం చేస్తున్నారని విమర్శించారు.ముఖ్యంగా తొలిసారిగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తున్న యువత, జెన్-జెడ్ ఓటర్లు, బడుగు బలహీన వర్గాలు, పేద ప్రజల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించే కుట్ర జరుగుతోందని ఆది శ్రీనివాస్ ఆరోపించారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించి ఎన్నికల్లో గెలవాలని చూడటం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టువంటిదని పేర్కొన్నారు.

ఎన్నికలసంఘంస్వతంత్రతను కాపాడాలి....రాజ్యాంగం ద్వారా స్వతంత్ర ప్రతిపత్తి కల్పించబడిన ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందని ఆది శ్రీనివాస్ అన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికల సంఘం అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోందనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఓట్ల సర్దుబాటు, ఓటర్ల జాబితాల సవరణకు సంబంధించిన అంశాలపై ఎన్నికల సంఘం అంతర్గతంగానూ అభ్యంతరాలు వ్యక్తమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు.రాజ్యాంగ సంస్థల స్వతంత్రతను కాపాడాల్సిన అవసరం ఉందని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తన పదవిలో కొనసాగేందుకు నైతిక హక్కు కోల్పోయారని విమర్శించారు. ఆయన తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం....కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో, ఇండియా కూటమి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ పోరాటం ఒక్కరోజు నిరసనకే పరిమితం కాదని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు నుంచి జంతర్ మంతర్ వరకు, ఇప్పుడు రాంలీలా మైదానం వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా ప్రజలు తమ గళాన్ని వినిపిస్తున్నారని అన్నారు.యువత, మేధావులు, సామాన్య ప్రజలు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఒక్కతాటిపైకి వస్తున్నారని, ఇది దేశంలో పెరుగుతున్న ప్రజాస్వామ్య చైతన్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.శాంతియుతంగా నిరసన తెలుపుతున్నప్రజలను చూసి బీజేపీ నాయకులు భయపడుతున్నారని, అందుకే ఆందోళనలను చిన్నమాపు చూస్తూ విమర్శలు చేస్తున్నారని అన్నారు. పోలీసులను ఉపయోగించి, బారికేడ్లు ఏర్పాటు చేసి, లాఠీలతో ఉద్యమకారుల గొంతు నొక్కాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.కేంద్ర పాలకులు ఎన్ని నిర్బంధాలు విధించినా తమ పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామని, గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.

బీఆర్ఎస్‌వైఖరిపై ఆది శ్రీనివాస్‌ప్రశ్నలు....ఓట్ చోరీ అంశంపై బీఆర్ఎస్ పార్టీ ఎందుకు మౌనం వహిస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. ఢిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ కనీసం మద్దతు కూడా ప్రకటించకపోవడం వెనుక కారణాలేమిటని నిలదీశారు.బీజేపీతో బీఆర్ఎస్‌కు ఎలాంటి అవగాహన లేకపోతే ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఎందుకు మద్దతు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి బీ-టీమ్‌గా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ మొదటి నుంచి ఆరోపిస్తోందని, ప్రస్తుత వైఖరి ఆ ఆరోపణలకు మరింత బలాన్నిస్తోందని అన్నారు.ఓట్ చోరీపై బీఆర్ఎస్ నాయకులు మాట్లాడితే తమ పాలనలో జరిగిన అవినీతి, లూటీ అంశాలను బీజేపీ బయటపెడుతుందనే భయంతోనే మౌనంగా ఉంటున్నారా అని ప్రశ్నించారు. ఈ అంశంపై బీఆర్ఎస్ అధినాయకత్వం తక్షణమే ప్రజలకు సమాధానం చెప్పాలని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణ,ఓటు హక్కు సంరక్షణకోసం ఇండియా కూటమి చేపట్టిన ఉద్యమానికి ప్రజల మద్దతు మరింత పెరగాలని ఆయన పిలుపునిచ్చారు. వేములవాడ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

5న కరీంనగర్‌కు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్

- గాంధీబొమ్మ నుంచి కమాన్ వరకు మహా పాదయాత్ర
- 50 వేల మందితో భారీ ర్యాలీ
- కరీంనగర్ నేతలతో సన్నాహక సమావేశం
- జన సమీకరణ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ దిశానిర్దేశం





కరీంనగర్ బ్యూరో,నవంబర్ 1 (ప్రజాజ్యోతి):

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం.. అరాచకాన్నితరిమికొడదాం అనేనినాదంతో నవంబర్ 5న కరీంనగర్‌లో నిర్వహించనున్నమహా పాదయాత్రకు బీజేపీ భారీ ఏర్పాట్లు చేస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఈ కార్యక్రమంలో పాల్గొననుండగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నగరంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. గాంధీబొమ్మ నుంచి వైశ్యాభవన్, టవర్ సర్కిల్, శాస్త్రీరోడ్ మీదుగా కమాన్ వరకు పాదయాత్ర సాగనుంది. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలను సమీకరించి విజయవంతం చేయాలని బండి సంజయ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

›› 50 వేల మందితో ర్యాలీకి సన్నాహాలు

మహా పాదయాత్ర నిర్వహణ, జనసమీకరణపై కరీంనగర్‌కు చెందిన బీజేపీ ముఖ్య నాయకులతో బండి సంజయ్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ర్యాలీకి సుమారు 50 వేల మంది హాజరయ్యేలా ఏర్పాట్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. దివి జన్న వారీగా బాధ్యతలు అప్పగించి, నాయకులు తమ పరిధిలోని కార్యకర్తలను సమీకరించాలని సూచించారు. ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేయడంతోపాటు మీడియా, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.

›› ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ వైఖరిని ప్రశ్నించిన బండి సంజయ్

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని బండి సంజయ్ విమర్శించారు. దేశవ్యాప్తంగా మరణించినవారు, డూప్లికేట్ ఓట్లు కలిగినవారు, శాశ్వతంగా వలస వెళ్లినవారు, ఆచూకీ లేనివారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలా వద్దా అని ప్రశ్నించారు. ఒకే వ్యక్తికి రెండు, మూడు చోట్ల ఓట్లు ఉంటే వాటిని సరిచేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ లక్ష్యమని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. దేశవ్యాప్తంగా 40 ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ర్యాలీల్లో భాగంగా హైదరాబాద్‌తో పాటు కరీంనగర్‌లో భారీ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్నిలక్ష్యంగా చేసుకుని కొన్ని శక్తులు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు.

›› పార్టీ బలోపేతానికి నాయకులు కృషి చేయాలి

కరీంనగర్ నగరంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, ప్రజలతో సంబంధాల విషయంలో నాయకులు మరింత చురుగ్గా వ్యవహరించాలని బండి సంజయ్ సూచించారు. ఎన్నికల్లో గెలిచినా, ఓడినా ప్రజల్లో నిరంతరం ఉంటూ పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. పార్టీ తమకు ఏమిచ్చిందని ప్రశ్నించే ముందు, పార్టీ కోసం తామెంత పనిచేశామో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. గ్రామాలు, మండలాల్లో కష్టపడి పనిచేసే నాయకులకు పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని పేర్కొన్నారు. నగరంలో పార్టీ కార్యక్రమాలకు ప్రజల నుంచి మరింత స్పందన వచ్చేలా నాయకులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే కరీంనగర్ నగరంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. పార్టీ గుర్తే తమ బలమని, వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

›› అవినీతి ఆరోపణలపై కలిన వైఖరి

కార్పొరేటర్లు, పార్టీ నాయకులు ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడం, పనుల కోసం డిమాండ్లు చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని బండి సంజయ్ హెచ్చరించారు. అనుమతులు, భూములకు సంబంధించిన వ్యవహారాల్లో ఎవరిపైనా ఆరోపణలు వచ్చినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. చిన్న ఆరోపణలు వచ్చినా సంబంధిత నాయకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయేలా వ్యవహరించవద్దని సూచించారు.నవంబర్ 5న నిర్వహించే మహా పాదయాత్రను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, మాజీ మేయర్ డి. శంకర్, బాస సత్యనారాయణ, నల్లాల ఓదేలు, కోమల ఆంజనేయులు, గుజ్జ శ్రీను, రమేశ్, బోయినిపల్లి ప్రవీణ్ రావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మరిమడ్ల లో కరీంనగర్ డెయిరీ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షురాలు గా పుష్పలత అజిబాబు



కోనరావుపేట, నవంబర్. 01(ప్రజాజ్యోతి) కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో కరీంనగర్ డెయిరీ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షురాలిగా కుమ్మరి పుష్పలత అజిబాబు ను ఎంపిక చేయగా, డైరెక్టర్లుగా చింతలపల్లి సుమన్, ఆకుల చంద్రయ్య, కడకుంట్ల విమల, బొల్లం దేవయ్య, అక్కనపల్లి పద్మ, బైరి హనుమాన్లు, సింగం రాములు, లక్క మంగవ్య, కొమ్ము భీమశంకర్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు, డైరెక్టర్లకు గ్రామస్థులు, పాల ఉత్పత్తిదారులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ నూతన కమిటీ పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి కృషి చేస్తూ, డెయిరీ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

సింగరేణి స్థాయి చెస్ పోటీల్లో ప్రతిభ

- కోలిండియాకు ముగ్గురు క్రీడాకారుల ఎంపిక



గోదావరిఖని, నవంబర్ 1 (ప్రజా జ్యోతి):కొత్తగూడెంలో గత నెల 29,30 తేదీలలో నిర్వహించిన సింగరేణి కంపెనీ స్థాయి చదరంగం పోటీల్లో రామగుండం రీజియన్ కు చెందిన ముగ్గురు క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు.ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శనతో కోలిండియా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.రామగుండం ఏరియా 1 జీడికే వన్ ఇంక్లైన్ కు చెందిన బి.కనకయ్య,జీడికే 11 ఇంక్లైన్ గనికి చెందిన మర్రి మహేందర్,ఆర్జీ-3 ఏరియాలో సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న బి.శంకర్ కంపెనీ స్థాయి పోటీల్లో సత్తా చాటారు.వీరిలో శంకర్ ద్వితీయ స్థానం,మహేందర్ తృతీయ స్థానం,కనకయ్య ఐదో స్థానం సాధించి కోలిండియా స్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఏరియా అధికారులు,గని అధికారులు,తోటి కార్మికులు,క్రీడాకారులు అభినందించారు.కోలిండియా స్థాయి పోటీల్లోనూ సింగరేణి క్రీడాకారులు సత్తా చాటుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్మికుల హక్కుల కోసం జైలుకెళ్లిన త్యాగశీలి పీటీ స్వామి

- చరిత్రలో నిలిచేలా కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తాం
- మాజీ మంత్రి హరీశ్‌రావు





గోదావరిఖని,నవంబర్ 1 (ప్రజా జ్యోతి):కార్మికుల హక్కులు,వారి కుటుంబాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప ఉద్యమకారుడు పీటీ స్వామి అని మాజీ మంత్రి హరీశ్‌రావు కొనియాడారు.గోదావరిఖని దుర్గానగర్‌లోని ఆర్కే గార్డెన్‌లో బీఆర్ఎస్,టీబీజీకేఎస్ సంయుక్తంగా నిర్వహించిన పీటీ స్వామి సంస్మరణ సభలో హరీశ్‌రావు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ వ్యక్తిగత ప్రయోజనాలను ఆశించకుండా అట్టడుగు వర్గాల అభ్యున్నతికి చివరి శ్వాస వరకు సమాజసేవలోనే జీవితం గడిపిన పీటీ స్వామి సేవలు మరువలేనివని అన్నారు.ఆయన సేవలు చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచేలా ఈ ప్రాంతంలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.ఈ సందర్భంగా పీటీ స్వామితో తనకున్న అనుబంధాన్ని,ఆయన చేసిన ఉద్యమ పోరాటాలను గుర్తుచేసుకున్నారు.కార్మికుల హక్కులు, ఉద్యోగాలు, పూర్తి స్థాయి వేతనాల కోసం నిరంతరం పోరాడిన ఆయన.బొగ్గు బాయి కార్మికుల పక్షాన నిలబడి 7రోజుల పాటు వరంగల్ సెంట్రల్ జైలులో రిమాండ్ అనుభవించారని గుర్తుచేశారు.కార్మికుల ప్రాణాలు, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం పోరాడి జైలుకు వెళ్లిన గొప్ప త్యాగశీలి పీటీ స్వామి అని పేర్కొన్నారు. ఓపెన్ కాస్ట్ గనులకు వ్యతిరేకంగా,అండర్ గ్రౌండ్ గనుల ఏర్పాటు,కార్మికులకు ఉద్యోగాల కల్పన కోసం చందూరు,మద్దూరు ప్రాంతాల్లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో తాము,కొప్పుల ఈశ్వర్‌తో పాటు పీటీ స్వామి పాల్గొని పోరాటం చేశారని తెలిపారు. ఆ ఉద్యమాల సందర్భంగా ఎన్నోసార్లు అరెస్టయ్యామని, జైల్లో కలిసి భోజనం చేశామని హరీశ్‌రావు తన జ్ఞాపకాలను పంచుకున్నారు. అన్నారు. పీటీ స్వామి కుటుంబానికి,కుటుంబ సభ్యులందరికీ పార్టీ తరఫున అన్నివిధాలా అండగా ఉంటామని హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా వృద్ధాశ్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన సహాయ,సహకారాలు అందిస్తామని తెలిపారు. పీటీ స్వామి వంటి ఉద్యమకారుల సేవలు, త్యాగాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, వారి ఆశయాలను కొనసాగించడమే వారికి అందించే నిజమైన నివాళి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్,మాజీ జెడ్ పి టి సి పుట్ట మధుకర్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ ,మనోహర్ రెడ్డి టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి,నాయకులు కౌశిక హరి,హరీష్ రెడ్డి,కార్పొరేటర్లు మేకల సమ్మయ్య, కర్క పద్మజా శ్రీనివాస్,జే వి రాజు,మాదాసి రామ్మూర్తి నూనె కొమరయ్య,వడ్డేపల్లి శంకర్ పాల్గొన్నారు.

పశువులు,గొర్రెలు,మేకల సంరక్షణకు షెడ్లు నిర్మించుకోవాలి

- సర్పంచ్ మోతె కనకయ్య

ధర్మారం, నవంబర్ 1 (ప్రజా జ్యోతి):ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామంలో యాదవసంఘ సభ్యులు,పశుపెంపకందారులతో గ్రామ సర్పంచ్ మోతె కనకయ్య ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులు, గొర్రెలు, మేకల సంరక్షణ కోసం అవసరమైన షెడ్లు నిర్మించుకోవాలని, తద్వారా పశుసంపదను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న విబ్ జీ రాంజీ పథకాన్ని పశుపెంపకందారులు సద్వినియోగం చేసుకుని, పశువుల సంరక్షణకు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పశుసంపద పెంపకం ద్వారా గ్రామీణ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో యాదవ సంఘం అధ్యక్షుడు మర్రి అంజయ్య, వార్డు సభ్యులు పాలగాని రాజమల్లు, తొట్ల అనిల్, జెంగిలి గట్టుస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ కాశిపాక రాజయ్యతో పాటు పలువురు పశుపెంపకందారులు పాల్గొన్నారు.



అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడులు

► ట్రాక్టర్ సీజ్, ఇద్దరిపై కేసు నమోదు



కోనరావుపేట, నవంబర్, 01 (ప్రజాజ్యోతి) కొన రావుపేట మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నవారిపై కోనరావుపేట పోలీసులు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేయడంతో పాటు, ట్రాక్టర్ డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోనరావుపేట మండ లం కనగర్తి గ్రామ శివారులో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు పోలీసులకు ముందస్తు సమాచారం అందడంతో కోనరావుపేట పోలీసులు వెంటనే అప్రమత్తమై గ్రామ శివారులో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించి పట్టు కున్నారు.ఈ ఘటనలో మల్కాపేట గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ బుట్టం మహేష్ (తండ్రి పరశురాములు), కనగర్తి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని పుట్ట చంద్రశేఖర్ (తండ్రి లచ్చిరెడ్డి)లను పోలీసులు అదుపులోకితీసుకున్నారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి, అక్రమ ఇసుక రవాణాకు ఉపయోగించిన ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. ఈ మేరకు సంబంధిత వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు కోనరావుపేట ఎస్సై బి.రామ్మోహన్ వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగుతున్నదని ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

వధూవరులను ఆశీర్వదించిన మండల రమేష్



సుల్తానాబాద్, నవంబర్ 01 (ప్రజా జ్యోతి) మండలంలోని నారాయణపూర్ గ్రామంబేడ్కర్ కాలనీలో పూసల చంద్రయ్య–లలిత దంపతుల కుమార్తె నిశ్చితార్థ వేడుకకు మాజీ ఎంపీటీసీ సభ్యుడు మండల రమేష్ హాజరయ్యారు. గర్వంద అనిల్–వైష్ణవి జంటను ఆశీర్వదించి, నూతన జీవితంలో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

ఖిలవనపర్తిలో కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ధర్మారం, నవంబర్ 1 (ప్రజా జ్యోతి):ధర్మారం మండలం ఖిలవనపర్తి గ్రామంలో సర్పంచ్ మోతె కనకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు 220 మంది గ్రామ ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 170 మందికి కంటి అద్దాలు అవసరమని వైద్యులు గుర్తించారు.కంటి అద్దాలు అవసరమైన వారందరికీ కొలుముల దామోదర్ సహృదయంతో ఉచితంగా అద్దాలు అందించేందుకు ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ మోతె కనకయ్య ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన వారికి సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోతె కావ్య వెంకటస్వామి, వార్డు సభ్యులు సాగంటి కుమార్, కలవేని లక్ష్మీ, తొట్ల అనిల్, జంగిలి లక్ష్మణ్, జెంగిలి గట్టుస్వామి తదితరులు పాల్గొన్నారు.



మున్నూరు కాపుల జనాభా గణన, సంఘం ప్రక్షాళనే లక్ష్యంగా రాష్ట్ర ఎన్నికలు

- 11 జిల్లాల ప్రతినిధులతో వేములవాడలో రాష్ట్రస్థాయి సన్నాహక సమావేశం
- కుల ఐక్యత, సభ్యత్వ నమోదు, పారదర్శక ఎన్నికల నిర్వహణపై కొండా దేవయ్య పటేల్ పిలుపు





వేములవాడ,నవంబర్,ప్రజాజ్యోతి:వేములవాడ పట్టణంలో ఆదివారం రోజున శ్రీ రాజా రాజేశ్వరి మున్నూరు కాపు సత్రంలో కొండా దేవయ్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు పటేల్ సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రాష్ట్రస్థాయి సంఘం ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా,పూర్తి పారదర్శకతతో నిర్వహించేందుకు వేములవాడలో రాష్ట్రస్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు.వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వ రి మున్నూరు కాపు సత్రంలో కొండా దేవయ్య పటేల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్రం లోని 11 జిల్లాలకు చెందిన సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు,గౌరవ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు హాజరై పలు అంశాలపై తమ అభిప్రాయాలు,సూచనలు,సలహాలను అందించారు.ఈ సందర్భంగా కొండా దేవయ్య పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా వాస్తవానికి సుమారు 40 లక్షల వరకు ఉంటుందని, అయితే అధికారిక లెక్కల్లో కేవలం 13 లక్షలుగా చూపించడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. కుల జనాభాపై సరైన గణాంకాలు అందుబాటులో ఉండాలంటే ప్రతి మున్నూరు కాపు కుటుంబం సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని, కుటుంబ సభ్యులందరినీ సభ్యులుగా నమోదు చేయించాలని పిలుపునిచ్చారు.కచ్చితమైన సభ్యత్వ నమోదు ద్వారానే కుల జనాభా వివరాలను స్పష్టంగా గుర్తించగలమని పేర్కొన్నారు.కులం పేరుతో అనేక సంఘాలు ఏర్పడటం, ఎవరికి వారే నాయకులుగా చెప్పుకోవడం వల్ల సమాజంలో గందరగోళం నెలకొంటోందని ఆయన అన్నారు. కులానికి ఏం అవసరం, భవిష్యత్తులో ఏ విధమైన కార్యాచరణ చేపట్టాలి అనే విషయాలపై స్పష్టత లేకుండా వ్యవహరించడం వల్ల మున్నూరు కాపుల ఐక్యతకు విఘాతం కలుగుతోందని అభిప్రాయపడ్డారు.వ్యక్తిగత ఆధిపత్యాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా కుల అభివృద్ధి, ఐక్యత, ఆత్మగౌరవం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో కోకాపేటలో మున్నూరు కాపులకు కేటాయించిన భూమి విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇతర కుల సంఘాలకు ఎత్తైన ప్రదేశాల్లో అనుకూలమైన స్థలాలు కేటాయించగా, మున్నూరు కాపులకు పల్లంగా, నిర్మాణానికి అనువుగా లేని స్థలాన్ని కేటాయించారని ఆయన ఆరోపించారు. ఈ కారణంగానే ఇప్పటివరకు అక్కడనిర్మాణపనులు ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. మున్నూరు కాపుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలవాల్సిన నిర్మాణం విషయంలో అనుకూలమైన పరిష్కారం రావాల్సిన అవసరం ఉందన్నారు.మున్నూరు కాపులు ఆత్మగౌరవానికి, అభిమానానికి ప్రతీకలని పేర్కొన్న కొండా దేవయ్య పటేల్, గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ సామాజిక వర్గానికి చెందిన పలువురు అనేక పదవులు పొందినప్పటికీ కుల అభివృద్ధికి ఆశించిన స్థాయిలో కృషి జరగలేదని అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితిని గుర్తించిన తాను గత 25 సంవత్సరాలుగా కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి, వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేస్తూ మున్నూరు కాపుల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్నానని తెలిపారు. 'మన కులం – మన బాధ్యత' అనే భావనతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

›› గ్రామస్థాయి నుంచే సభ్యత్వ నమోదు.. ఆ తర్వాతే ఎన్నికలు

రాష్ట్ర సంఘం ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక అడహాక్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు కొండా దేవయ్య పటేల్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఏ కుల సంఘం నిర్వహించని విధంగా క్రమశిక్షణతో, పూర్తి పారదర్శకతతో మున్నూరు కాపు పటేల్ సంఘం ఎన్నికలను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు.ముందు గా ప్రతి గ్రామంలో మున్నూరు కాపు పటేల్ కుటుంబాలను గుర్తించి, కుల సంఘాల ద్వారా సభ్యత్వ నమోదు చేపట్టాలని సూచించారు. గ్రామస్థాయి సభ్యత్వ ప్రక్రియ పూర్తయిన అనంతరం మండల సంఘాల ఎన్నికలు, ఆ తర్వాత జిల్లా సంఘాల ఎన్నికలు నిర్వహించి, చివరగా రాష్ట్రస్థాయి ఎన్నికలకు వెళ్లాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ ద్వారా రూపొం దే సభ్యత్వ సమాచారం ఆధారంగా సంఘం ఎన్నికల నిర్వహణకు అవసరమైన అర్హతలు, విధివిధానాలను నిర్ణయిస్తామని తెలిపారు.ఇటీవల వివిధ ప్రాంతాల నుంచి మున్నూరు కాపు సంఘాల్లోకి ఇతర సామాజిక వర్గాలకు చెందిన కొందరు వ్యక్తులు చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల అసలైన మున్నూ రు కాపులకు అందాల్సిన సంక్షేమ పథకాలు, ఉద్యోగ అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాల్లో అన్యా యం జరుగు తోందని అభిప్రాయపడ్డారు. కాబట్టి సభ్యత్వ నమోదు సమయంలో కుల గుర్తింపు, కుటుంబ వివరాలపై స్పష్టత ఉండాలని, అర్హులైన వారికే సంఘంలో సభ్యత్వం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విధానం ద్వారా నిజమైన మున్నూరు కాపు పటేల్ కుటుంబాలకు సంఘం ద్వారా ప్రయోజనాలు చేకూరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

›› 11 జిల్లాల నుంచి సుమారు 600 మంది ప్రతినిధుల హాజరు

ఈ సమావేశంలో బూర్గం రాజారాం (రాష్ట్ర మున్నూరు కాపు పటేల్స్ వర్కింగ్ ప్రెసిడెంట్), గజ్జల లక్ష్మణ్ (ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు), సోమశేఖర్ (గౌరవ అధ్యక్షులు), గండతి ఈశ్వర్ (నిర్మల్ గౌరవ అధ్యక్షులు), పొట్టి హనుమాన్లు (ఖానాపూర్ ఉపాధ్యక్షులు), నరసన్న (నిర్మల్ ప్రధాన కార్యదర్శి), కొండ గంగాధర్ (ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు), ఆకుల బాలయ్య (సిద్దిపేట జిల్లా అధ్యక్షులు), నాయకపు మల్లయ్య (గౌరవ అధ్యక్షులు), న్యూజెట్టి వాణి పటేల్ (రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు), పూరేళ్ల సరోజ (రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు), చిలుక రమేష్ (జాతీయ కౌన్సిల్ సభ్యులు), కూరగాయల కొమురయ్య (రాజన్న సిరిసిల్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్), ఫోన్‌సెట్టి శంకర్ (రాజన్నసిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి), బొప్ప భిక్షపతి (ప్రచార కార్యదర్శి), గోలీ తిరుపతి పటేల్ (కార్యదర్శి) తదితరులు పాల్గొన్నారు.వీరితో పాటు వివిధ జిల్లాలకు చెందిన అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, మహిళా ప్రతినిధులు, సంఘం నాయకులు, కార్యకర్తలు కలిపి సుమారు 600 మంది 11 జిల్లాల నుంచి హాజరయ్యారు.సమావేశంలో మున్నూరు కాపుల ఐక్యత, సమగ్ర సభ్యత్వ నమోదు, కుల జనాభా వివరాల సేకరణ,గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సంఘ నిర్మాణం,ఎన్నికల నిర్వహణ,సామాజికంగా మరియు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన 11 జిల్లాల ప్రతినిధులు, నాయకులు, మహిళా ప్రతినిధులు, కార్యకర్తలందరికీ కొండా దేవయ్య పటేల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మద్యం, గంజాయి, గుట్కా విక్రయాలపై నిషేధం

- కమ్మరిఖాన్ పేట గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం
- నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.10 వేల జరిమానా
- సమాచారం ఇచ్చిన వారికి రూ.2 వేల ప్రోత్సాహకం



ధర్మారం, నవంబర్ 1 (ప్రజా జ్యోతి): ధర్మారం మండలం కమ్మరిఖాన్ పేట గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇరుగురాల మహేష్ ఆధ్వర్యంలో పాలకవర్గం ప్రత్యేక గ్రామసభ నిర్వహించింది. గ్రామంలో మద్యం, గంజాయి, గుట్కా, సిగరెట్లు తదితర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని గ్రామ మహిళలు,యువత, ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సందర్భంగా గ్రామ సంఘాల అధ్యక్షులు, వీవోఏలు గ్రామ సర్పంచ్, పాలకవర్గానికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో మత్తు పదార్థాల విక్రయాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలో ఎవరైనా దుకాణాల్లో మద్యం విక్రయిస్తూ పట్టుబడితే రూ.10 వేల జరిమానా విధించాలని, అక్రమ మద్యం విక్రయాలపై సమాచారం అందించిన వారికి రూ.2 వేల నగదు ప్రోత్సాహకం అందించాలని గ్రామసభలో నిర్ణయించినట్లు తెలిపారు.ఈ నిర్ణయాలను గ్రామంలోని అన్ని దుకాణదారులకు తెలియజేశారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గ్రామాన్ని మత్తు పదార్థాల రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సమావేశంలో పిలుపునిచ్చారు.ఈ గ్రామసభలో ఉప సర్పంచ్, పోలీసు సిబ్బంది, వార్డు సభ్యులు, వీవోఏలు, ఆశా కార్యకర్తలు, గ్రామ మహిళలు, యువత, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చల్లూరులో సోలార్ ప్లాంట్‌పై దొంగల కన్ను





- రూ.90 వేల విలువైన కేబుల్ వైర్ల చోరీ..
- రెండుసార్లు కాదు, వరుసగా నాలుగు సార్లు దొంగతనం?

వీణవంక, నవంబర్ 1(ప్రజాజ్యోతి) మండలంలోని చల్లూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న సోలార్ పవర్ ప్లాంట్‌లో కేబుల్ వైర్ల చోరీ కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తులు వరుసగా కేబుల్ వైర్లను కత్తిరించి ఎత్తుకెళ్తుండటంతో ప్లాంట్ నిర్వాహకులు ఆందోళనకు గురవుతున్నారు.చల్లూరు గ్రామానికి చెందిన కలవేణి రాధిక భర్త రాజన్నకు చెందిన సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గతంలో రెండుసార్లు కేబుల్ వైర్లను కత్తిరించి దొంగిలించిన గుర్తుతెలియని వ్యక్తులు, తాజాగా అక్టోబర్ 30, 31 తేదీల్లో మరోసారి ప్లాంట్ వద్దకు వచ్చి కేబుల్ వైర్లను కత్తిరించి అపహరించారు.ఈ చోరీల్లో సుమారు రూ.90వేల విలువైన కేబుల్ వైర్లు చోరీకి గురైనట్లు ఫిర్యాదుదారుడు కలవేణి గణేష్ తండ్రి రాజనర్సు వీణవంక పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు గుర్తుతెలియని వ్యక్తుల పైకేసు నమోదు చేశారు.నిందితులను గుర్తించి పట్టుకునేందుకు దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్ కన్నుమూత



మంథని, నవంబర్ 01 (ప్రజాజ్యోతి): మంథనికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్ (47) అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. ఆయన మరణంతో మంథని జర్నలిస్ట్ వర్గంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రామ్ కుమార్ విద్యార్థి దశ నుంచే అనేక సామాజిక ఉద్యమాల్లో కీలకంగా పని చేశారు. అనంతరం సుదీర్ఘ కాలం పాటు మంథని కేంద్రంగా జర్నలిస్టుగా వివిధ దినపత్రికల్లో పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం చొరవ చూపారు. పేద ప్రజల గొంతుకగా, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రజా సమస్యలను తెలియజేయడంలో ఆయన ముందుండేవారు. మంథనిలో జరిగిన అనేక ఉద్యమాల్లో, ప్రజా సమస్యల పోరాటాల్లో ఆయన క్రియాశీల పాత్ర పోషించారు. ఆయన మృతి పట్ల మంథని జర్నలిస్టులు వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎల్ఎల్బీ విద్యార్థిని ఆత్మహత్య

- ఎస్.యులో ఉరివేసుకుని విద్యార్థిని బలవన్మరణం
- విషాదంలో కుటుంబ సభ్యులు

కరీంనగర్ క్రైం, నవంబర్ 1 (ప్రజాజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్బీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని దక్కలి చంద్రకళ (30), ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కరీంనగర్‌లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఉన్నత విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న విద్యార్థిని అర్ధాంతరంగా తనువు చాలించడంతో కుటుంబ సభ్యులు,తెలిసినవారు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంరంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఇందిరా నగర్ కు చెందిన చంద్రకళ శాతవాహన విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్బీ రెండో సంవత్సరం చదువుతోంది.ఈ క్రమంలో ఆమె ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.ఈ ఘటనను గుర్తించిన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.దీంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విద్యార్థిని ఆకస్మిక మరణవార్తతో ఆమె కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. చదువుకుంటూ మంచి స్థాయికి చేరుకుంటుందని ఆశించిన తమ కుమార్తె ఇలా అర్ధాంతరంగా మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు ఏమిటి? ఏవైనా వ్యక్తిగత లేదా ఇతర సమస్యలు ఉన్నాయా? అనేకోణాల్లో విచారణ జరుపుతున్నారు.పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది.

ఓటర్ల జాబితా ప్రక్షాళనపై కాంగ్రెస్ దుష్ప్రచారం

- బీజేపీ నేతలు సారంగుల అమర్నాథ్, యాదగిరి సునీల్ రావు

కరీంనగర్ టౌన్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి) ఓటర్ల జాబితా ప్రక్షాళన (ఎస్ ఐ ఆర్)పై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ప్రజల్లో గందరగోళం సృష్టిస్తూ దుష్ప్రచారం చేస్తున్నాయని బీజేపీ రాష్ట్ర ఆల్ సెల్స్ కన్వీనర్ సారంగుల అమర్నాథ్, రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు విమర్శించారు.కరీంనగర్‌లో బీజేపీ అసెంబ్లీ ఆధ్వర్యంలో నిర్వహించిన “ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం – అరాచక శక్తులను తరిమికొడదాం” మేధావుల సంగోష్ఠిలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఓటర్ల జాబితాలో డూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి పేర్లు, చిరునామా మార్పులు, వలస వెళ్లిన వారి వివరాల్లో ఉన్న లోపాలను సరిదిద్దేందుకే ఎస్ ఐ ఆర్ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు.ఈ ప్రక్రియ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, బీఎల్వోలు, ఆర్డీవోలు, అన్ని రాజకీయ పార్టీల బీఎల్ఏల సమక్షంలో జరుగుతోందని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాను పారదర్శకంగా, పటిష్ఠంగా రూపొందించడమే ఎన్నికల సంఘం లక్ష్యమని వివరించారు. కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మేధావులు ప్రజల్లోకి వెళ్లి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి గుజ్జు శ్రీనివాసరావు, పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, మాజీ సైనికులు, రిటైర్డ్ ఉద్యోగులు, వివిధ రంగాలకు చెందిన మేధావులు పాల్గొన్నారు.



రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి

- మాజీ ఎంపీపీ. సింగిల్ విండో చైర్మన్



కాల్వ శ్రీరాంపూర్ నవంబరు 1(ప్రజా జ్యోతి) రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల లోనే అమ్మి. గిట్టుబాటు ధర పొందాలని. దళారులను నమ్మి మోసపోవద్దని .మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డిలు. రైతులకు సూచించారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని. పెద్దంపేట. లక్ష్మీపురం. పందిళ్ళ. ఆరేపల్లి .ఇప్పలపల్లె. మల్యాల. తారుపల్లి. మోట్లపల్లి. చిన్న రాతుపల్లి. పెద్దరాతుపల్లి. కిష్టంపేట. మీర్జంపేట్. తదితర గ్రామాల్లో. సింగిల్ విండో. ఐకెపి ఆధ్వర్యంలో. నిర్వహించే వరి కొనుగోలు కేంద్రాలను ఆదివారం రోజున మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ సింగిల్విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి తదితరులతో కలిసి ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు బంగారు రమేష్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య. సర్పంచులు దాసరి సునీత. మేకల జనార్దన్ రెడ్డి. మిట్టపల్లి కొమురయ్య. గరిడే లక్ష్మి .జిన్నా రామచంద్రారెడ్డి. భూసి సదాశివరెడ్డి. గా జన వేణ స్వరూప. తుల మనోహర్ రావు. ఓల్లాల శ్రీనివాస్. రావిశెట్టిలత. పురుషోత్తం భాగ్య. పోశాల శైలజ. వివిధ గ్రామాల మాజీ సర్పంచులు. ఎంపీటీసీలు. వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ జన్మదిన వేడుకలు



తిమ్మాపూర్,నవంబర్ 1(ప్రజాజ్యోతి): –కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ మామిడి జన్మదిన వేడుకలను ఆదివారం తనుశ్రీ ఇన్ఫ్రా డెవలపర్స్ రియల్ ఎస్టేట్ చైర్మన్ ఎలుక సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బెజ్జంకి వెంచర్ లో ఘనంగా నిర్వహించారు. శాలువాతో సన్మానించి,కేక్ కట్ చేశారు .ఈ కార్యక్రమంలో ఎలుక దేవయ్య, రమేష్, నరేష్, చారి, గణేష్, నరేష్,సంపత్ హరీష్,శాంతకుమార్ దుల జ్యోతి,కవిత,శామల,స్వాతి, పద్మ మ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గన్నారు.

ఘనంగా పదవీ విరమణ వేడుకలు

- పలువురు ప్రముఖులు హాజరై ఘన సన్మానం నిర్వహించారు



కొత్తపల్లి / నవంబర్ 1 (ప్రజా జ్యోతి) కరీంనగర్ 1 డిపో కండక్టర్ కే. మల్లేశం పదవీ విరమణ వేడుక ఆదివారం కరీంనగర్ లోని సంగీత్ బాంక్వెట్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది.తన సుదీర్ఘ సర్వీసులో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించిన మల్లేశం సేవలను ఈ సందర్భంగా సహచర ఉద్యోగులు, నాయకులు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా టీఎంయూ కార్యదర్శి ఏవీఆర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ – "మల్లేశం లాంటి నిజాయితీ గల కండక్టర్లు సంస్థకు ఆస్తులు. ఆయన క్రమశిక్షణ, సమయపాలన నేటి యువ కండక్టర్లకు ఆదర్శం" అని అన్నారు.కరీంనగర్ 1 డిపో కార్యదర్శి జి. మనోహర్ మాట్లాడుతూ – మల్లేశం ఎప్పుడూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముందుండేవారని, యూనియన్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారని తెలిపారు.డిపో అధ్యక్షులు ఎం. రమేష్, డిపో సీవీపీ కేకే రెడ్డి, జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆడిచర్ల శ్రీనివాస్, బీవీఆర్ రావు, గుమ్మడి రవి, ఓద్నాల అనిల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి తదితరులు మాట్లాడుతూ మల్లేశం సేవలను కొనియాడారు. ఆయన రిటైర్మెంట్ జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా, ఆరోగ్యంగా గడపాలని ఆకాంక్షించారు.అనంతరం మల్లేశం దంపతులను ఘనంగా సన్మానించి, శాలువా, పూలమాలలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం విందు ఏర్పాటు చేశారు.

బీర్ పూర్ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న అదనపు జిల్లా మేజిస్ట్రేట్



బీర్ పూర్, నవంబర్ 1 (ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా కోర్టు రెండవ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ జి. శ్రీనిఖిషా, హైకోర్టు అడ్వకేట్ క్రాంతి ఆది వారం బీర్ పూర్ మండల కేంద్రం లోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న వారికి దేవస్థాన అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి వేదాశీర్వచనం అందించి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏక్తానగర్‌లో అంబరాన్ని అంటిన పటేల్ జయంతి సంబరాలు

- హాజరైన జగిత్యాల బృందం
- ఆకట్టుకున్న 5 వేల మంది కళాకారుల ప్రదర్శనలు, తెలంగాణ గోండు నృత్యాలు
- 'నశా ముక్త్ భారత్' కోసం దేశ ప్రజలం దరూ ఏకం కావాలి: పీఎం మోడీ పిలుపు
- ప్రపంచ బ్యాంక్ నివేదికను ప్రస్తావిస్తూ ప్రతిపక్షాలపై ప్రధాని విమర్శలు







బీర్ పూర్, నవంబర్ 1 (ప్రజా జ్యోతి): గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి (రాష్ట్రీయ ఏక్తా దివస్) సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ చారిత్రాత్మక వేడుకలకు తెలంగాణలోని జగిత్యాల జిల్లా నుండి ప్రత్యేక ఆహ్వానం అందుకున్న 11 మంది ప్రతినిధుల బృందం హాజరైంది. ఈ బృందంలో సర్పంచులు సీపతి స్వాతిరమేష్, చిలుముల లక్ష్మణ్, గూడూరు తిరుపతిలతో పాటు నోడల్ అధికారి అడేపు శ్రీనివాస్, ఎన్‌సీసీ అధికారి పి. రాజు, డిగ్రీ విద్యార్థులు సబ్బాని రవీందర్, గ్యాజంగి అభినయ్, మరాంపెల్లి నాగప్రసాద్, ఇంజనీర్లు కొక్కుల శశికుమార్, బారతపు వినయ్ కుమార్ పాల్గొన్నారు. వివిధ భద్రతా బలగాల అద్భుత కవాతులు, మహిళా సైన్యాధిపతుల సాహస విన్యాసాలు ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన దాదాపు 5 వేల మందికి పైగా కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. ముఖ్యంగా తెలంగాణకు చెందిన గోండు కళాకారుల సాంప్రదాయ నృత్యాలు, ఇతర రాష్ట్రాల కళాకారుల విన్యాసాలు ఈ ఉత్సవాలకు మరింత శోభను చేకూర్చాయి. ఈ సంబరాలలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొని అత్యంత ఉద్వేగభరితంగా ప్రసంగించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యత కోసం చేసిన కృషిని కొనియాడిన ప్రధాని, ఆయన స్ఫూర్తితోనే నేడు దేశాన్ని 'నక్సల్ ముక్త్ భారత్' (నక్సలైట్లు లేని భారతదేశం) గా తీర్చిదిద్దడం జరిగిందని ఉద్ఘాటించారు. ఇదే స్ఫూర్తితో దేశాన్ని 'నశా ముక్త్ భారత్' (మాదకద్రవ్యాలు లేని భారతదేశం) గా మార్చేందుకు దేశ ప్రజలందరూ ఒకే తాటిపైకి వచ్చి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇదే సందర్భంలో గత ప్రభుత్వాలు, ప్రతిపక్షాలపై ప్రధాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డా రు. గతంలో 'గరీబీ హఠావో' నినాదం తో 60 ఏళ్లకు పైగా పాలన సాగించిన వారు పేదరికాన్ని నిర్మూలించలేకపోయారని, కానీ పేదల పేరు చెప్పుకున్న ఆ కుటుంబాలు మాత్రం లక్షల కోట్లకు అధిపతులయ్యాయని ఎద్దేవా చేశారు. గత మూడు రోజుల క్రితం ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన నివేదికను ప్రస్తావిస్తూ.. 2013కు ముందు భారత దేశంలో 27 శాతానికి పైగా ఉన్న పేదరికం, 2026 నాటికి కేవలం 2.7 శాతానికి పడిపోయిందని, ఇది తమ ప్రభుత్వ అభివృద్ధి పథకాలకు నిదర్శనమని స్పష్టం చేశారు. చివరగా, 2047 నాటికి 'వికసిత భారత్' (అభివృద్ధి చెందిన భారతదేశం) లక్ష్యాన్ని సాధించడం కోసం దేశంలోని 140 కోట్ల మంది పౌరులు అంకితభావంతో శ్రమించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు.

జగిత్యాలలో ఎంపీ ధర్మపురి అర్వింద్ పర్యటన

- మోతె చెరువు అభివృద్ధి పరిశీలన.. రోడ్డు మంజూరుకై బీర్‌పూర్ రైతుల వినతి
- అమృత్ 2.0 ద్వారా మోతె చెరువు సుందరీకరణ పనుల క్షేత్ర స్థాయి పరిశీలన
- కండ్లపల్లి - రంగసాగర్ రోడ్డు మంజూరుకై డాక్టర్ బోగ శ్రావణి ఆధ్వర్యంలో ఎంపీకి వినతి
- రైతుల రవాణా ఇబ్బందులపై సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చిన ఎంపీ అర్వింద్





బీర్ పూర్, నవంబర్ 1 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆదివారం విస్తృత పర్యటన చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో 'అమృత్ 2.0' పథకం కింద జగిత్యాల పట్టణంలో శరవేగంగా జరుగుతున్న మోతె చెరువు సుందరీకరణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతను, పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఎంపీ, పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా సుందరీకరణ పనులను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. మోతె చెరువు పరిశీలన కార్యక్రమం అనంతరం, బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బోగ శ్రావణి ఆధ్వర్యంలో బీర్ పూర్ మండల బీజేపీ నాయకులు, రైతులు కలిసి ఎంపీ అర్వింద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద బీర్ పూర్ మండలంలోని కండ్లపల్లి నుండి మంగేళ పెద్దమ్మ గుడి వరకు, అలాగే పెద్దమ్మ గుడి నుండి రంగసాగర్ వరకు నూతన రహదారులను మంజూరు చేయించాలని వారు కోరారు. ఈ రోడ్లు అధ్వానంగా ఉండటం వల్ల రైతులు, ప్రజలు పడుతున్న రవాణా ఇబ్బందులను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎంపీ అర్వింద్ సానుకూలంగా స్పందిస్తూ, నిధుల మంజూరుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో బీర్ పూర్ మండల బీజేపీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో పాటు మంగేళ, కండ్లపల్లి, రంగసాగర్ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.